www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow :

జనినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం

తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జనినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్నిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

మంగళవారం 04-08- 2026
సంపుటి : 2 సంచిక : 99

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాస్
Editor: JADAV ROHIDAS

పేజీలు : 04
వెల: రూ.2.00

Simultaneously published from
,Asifabad, Karimnagar, Adilabad ,
www.jananinadam.com



అశ్వారావుపేట

అభివృద్ధే ధ్యేయం

తన నివాసంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన తుమ్మల

ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని సూచన

రైతులు తక్షణమే మొక్కలను సరఫరా చేయాలని ఆదేశం

అశ్వారావుపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు

2వ పేజీలో...

రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు

నిమ్స్ వైద్య బృందానికి సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు



హైదరాబాద్, ఆగస్ట్03: నిమ్స్ లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్ తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందన్నారు. నిమ్స్ ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని అన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందన్నారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని 99

మహంకాళి ఆలయం వద్ద జోగినిలకు అవమానం

జోగినిలను అడ్డుకోవడంపై ఆలయం ముందు ఆందోళన

ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడ్డ జోగిని శ్యామల



హైదరాబాద్, ఆగస్ట్ 3: ఉజ్జయిని మహంకాళి ఆలయంలో అధికారుల నిర్లక్ష్యంపై జోగిని శ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరం వచ్చినప్పుడే జోగినిలను ప్రభుత్వం గుర్తు చేసుకుంటుందని ధ్వజమెత్తారు. బోనాల సందర్భంగా జోగినిలకు కనీస ఏర్పాట్లు కూడా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆలయ సిబ్బంది జోగినిలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల అత్యుత్సాహం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని జోగిని శ్యామల ఆగ్రహించారు. ఉదయం నుంచే గేట్ల వద్ద పోలీసులు జోగినిలను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. సంప్రదాయాలకు ప్రాధాన్యం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఇవ్వకుండా జోగినిలను అవమానించారని దుయ్యబట్టారు. ఆలయ కమిటీ జోగినిలకుపోలీసులు కనీసం జోగినిలని అని కూడా చూడకుండా బయటకు ఎందుకు నెట్టేశారని ప్రశ్నించారు. జోగినిలకు గౌరవం, ప్రత్యేక ఏర్పాట్లు కల్పించాలని ప్రభుత్వాన్ని

2వ పేజీలో...



అమెరికాలో తెలంగాణకు పెట్టుబడుల పిలుపు

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2వ పేజీలో...

బాల్టిమోర్ (అమెరికా)03: అమెరికన్ తెలుగు అసోసియేషన్ 19వ జాతీయ మహాసభల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రవాస భారతీయులకు మాతృభూమికి రుణం తీర్చుకునే సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. ముఖ్యాంశాలు: తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. ప్రపంచ అభివృద్ధి చెందిన దేశాలకు పోటీగా తెలంగాణను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. సింగిల్ విండో విధానం ద్వారా అన్ని అనుమతులను వేగంగా మంజూరు చేసి, ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. పరిశ్రమలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రవాస భారతీయులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మూసీ నది పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రోడ్ 36 రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను వివరించారు. ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమంలో ప్రవాసులు



ముఖ్యమంత్రి విద్యార్థులను క్రిమినల్ వేస్ట్ అంటే మేము అందరం బాధపడ్డాము

మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్ 03: కేటీఆర్ మాట్లాడుతూ ఎక్కడో అమెరికాలో ఐటీ రంగంలో మన పిల్లలు ప్రపంచాన్ని శాసిస్తుంటే, ఆ ఇంజనీర్లను పట్టుకొని క్రిమినల్ వేస్ట్ అనడం ఏంటిఅత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తిని ముఖ్యమంత్రిని చేయడం క్రిమినల్ వేస్ట్రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పంచిన గ్యారెంటీ కార్డులు, 13 డిక్లరేషన్లు అవి క్రిమినల్ వేస్ట్, కరువు సమయంలో వందల టీఎంసీల నీళ్లను కిందకు వదిలేయడం క్రిమినల్ వేస్ట్, ప్రగతి భవన్ ఉండగా రూ. 200 కోట్లతో జూబ్లీహిల్స్ ప్యాలెస్ కట్టడం క్రిమినల్ వేస్ట్, రూ. 200 కోట్లతో అందాల పోటీ, మెస్సీతో ఫుట్‌బాల్ ఆడడానికి రూ. 100 కోట్లు పెట్టడం క్రిమినల్ వేస్ట్, కేసీఆర్ గారిని తిట్టడానికి మాత్రమే ప్రజల డబ్బుతో బహిరంగ సభలు పెట్టడం క్రిమినల్ వేస్ట్, ఇంజనీర్లను ఇన్సల్ట్ చేసే అధికారం నీకు ఎక్కడిదినాకు తెలుసు, నువ్వు కూడా కాపీ కొట్టే పాసై ఉంటావు కేటీఆర్ విమర్శించారు.



తెలంగాణలో మంచి వర్షాలు రావాలి రైతులకు పంటలు పండాలని అమ్మవారిని ప్రత్యేక పూజలు

శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో రంగం కార్యక్రమం

అనంతరం మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

సికింద్రాబాద్ 03: సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి అమ్మవారి రంగం కార్యక్రమంలో భవిష్యవాణి తెలిపారు.తెలంగాణ లో మంచి వర్షాలు పడతాయని అమ్మవారు చెప్పారు.రాష్ట్రంలో సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని తెలంగాణ సాంప్రదాయ ఆచారలతో ఆషాఢ మాస బోనాలకు ప్రభుత్వం తరుపున అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగింది.దేవాదాయ శాఖ, రెవెన్యూ అన్ని విభాగాల శాఖలు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందిప్రభుత్వం ఏర్పాటు చేసిన సౌకర్యాలు ఉచిత బన్సు ప్రయాణం..మంచి సౌకర్యాలతో మూడింతలు భక్తులు వచ్చారు కొంత భక్తులకు ఇబ్బంది కలిగింది.హైదరాబాద్ ప్రజలకు ధన్యవాదాలు.. బోనాల సందర్భంగా లక్షలాది మంది వచ్చిన ట్రాఫిక్ తదితర ఇబ్బందులు కలిగిన సహకరించారురెవెన్యూ, పోలీస్, దేవాదాయ శాఖ, అన్ని విభాగాల సమన్వయం తో బోనాలు సమర్థవంతంగా నిర్వహించడం

2వ పేజీలో...

మీ సేవ కేంద్రాలను మరింత పటిష్టం చేసి అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించాలి



ప్రపంచ బ్యాంక్ డిజిటల్?ఆసియా పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్‌చందానీతో ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సమావేశం. డిజిటల్ గవర్నెన్స్, ఎఐ, సైబర్ భద్రత, ఆఖఎ, డేటా సెంటర్లపై విస్తృత చర్చ.టి-ఫైబర్ పనులను గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం.రాష్ట్రంలో మీ సేవ కేంద్రాలను మరింత పటిష్టపరిచి ప్రజలకు అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రపంచ బ్యాంక్ గ్రూప్‌కు చెందిన డిజిటల్?ఆసియా పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్‌చందానీ నేతృత్వంలోని ప్రతినిధుల బృందంతో ప్రధాన కార్యదర్శి సమావేశమయ్యారు.సమావేశంలో డిజిటల్ ఇండియా వికసిత్ భారత్?2047 లక్ష్యాల సాధనలో భాగంగా రాష్ట్రంలో మీ సేవ కేంద్రాల ఆధునీకరణ, భారత్ ఫ్యూచర్ సిటీలో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు కోసం మౌలిక సదుపాయాల కల్పన, కృత్రిమ మేధస్సు (ఎఐ), సైబర్ భద్రత, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఆఖఎ), యువతకు ఐటీ ఆధారిత ఉపాధి అవకాశాల విస్తరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్



నిజామాబాద్ జిల్లాలో ఆస్పత్రుల అభివృద్ధికృషి

అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎంఆర్ఐ సేవలు

జిల్లా ఎమ్మెల్యేలతో సమీక్షా సమావేశంలో వెల్లడించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

2వ పేజీలో...

నిజామాబాద్ 03: నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే రిఫరల్ సెంటర్‌గా తీర్చిదిద్దుతున్నామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఇక్కడ త్వరలోనే కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీతో పాటు ఇతర సూపర్ స్పెషాలిటీ సేవలను దశలవారీగా ప్రారంభిస్తామని వెల్లడించారు. అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఎంఆర్ఐ యంత్రాన్ని కొనుగోలు చేస్తున్నామని, త్వరలోనే ఎంఆర్ఐ సేవలను కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ మేరకు సోమవారం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్‌లో నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ, జనరల్ హాస్పిటల్, ఏరియా

కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్

పెద్ది సుదర్శన్ రెడ్డి మరణంతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని ఆరోపణ

పదేళ్లలో మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించారని విమర్శ

అధికార లాంఛనాలతో గౌరవించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వెల్లడి

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్య



తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ : ప్రెసిడెంట్ కేటీఆర్పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దివంగత ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణాన్ని కేటీఆర్ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆరోపిస్తూ సోమవారం 'ఎక్స్' వేదికగా ఘాటు విమర్శలు చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి జీవించి ఉన్నప్పుడు ఆయన్ని విస్మరించి, ఇప్పుడు ఆయన మరణంపై రాజకీయం చేస్తున్న 'మిస్టర్ డ్రామారావు' కేటీఆర్ అంటూ పొంగులేటి మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఉద్యమకారుడైన పెద్ది సుదర్శన్ రెడ్డికి మంత్రి వదవి ఇవ్వకుండా అవమానించిందని పొంగులేటి ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఓటమి

2వ పేజీలో...

అమెరికాలో తెలంగాణకు పెట్టుబడుల పిలుపు

మొదటిపేజీ తరువాయి...

భాగస్వాములు కావాలని కోరారు. ఎన్ఆర్ఐల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థఎన్ఆర్ఐలు, వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం చట్టబద్ధ అధికారాలతో కూడిన ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటును ప్రభుత్వం పరిశీలిస్తోందని వెల్లడించారు. తెలంగాణలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వినియోగించుకుని, ప్రపంచంలో ఎక్కడ ఉన్నా ఆన్‌లైన్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రవాసులకు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణలో మంచి వర్షాలు రావాలి రైతులకు పంటలుపండాలని అమ్మవారిని ప్రత్యేక పూజలు

మొదటిపేజీ తరువాయి...

జరిగిందిదేవాలయాలకు వెళ్లినపుడు దర్శనాలకు గుర్తింపు కార్డు ఇవ్వాలని జోగిని లు కోరారు.జోగిని లకు మున్సిపల్ కోపరేషన్ లో సభ్యులు గా ఇవ్వాలని వారికి కేబినెట్ నిర్ణయించింది వారికి ఉద్యోగాలు ఇస్తున్నాందేవాదాయ శాఖ కమిటీ కి సంబంధించి వారికి గుర్తింపు ఇచ్చే విషయంలో ప్రభుత్వం పరిశీలిస్తుంది.అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇక్కడే ఉన్నారు అధికారులతో కలిసి కమిటీ ఏర్పాటు చేసి నివేదిక మీద ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.

నిజామాబాద్ జిల్లాలో ఆస్పత్రుల అభివృద్ధికృషి

మొదటిపేజీ తరువాయి...

హాస్పిటళ్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సీహెచ్‌సీలు), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), సబ్ సెంటర్ల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, వైద్య సిబ్బంది, అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్షించారు. ప్రజాప్రతినిధులు చేసిన సూచనలు, హాస్పిటళ్ల అభివృద్ధి, పేషెంట్ల అవసరాలను ఒక్కొక్కటిగా తెలుసుకుని సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటళ్లపై ప్రజల విశ్వాసం గణనీయంగా పెరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. నిమ్స్, గాంధీ, ఉస్మానియా, నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లలో బెడ్ల కోసం ప్రతిరోజూ పదుల సంఖ్యలో ఎమ్మెల్యేలకు ఫోన్లు వస్తున్నాయని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జిల్లాల్లోని ప్రభుత్వ హాస్పిటళ్లను మరింత బలోపేతం చేస్తే హైదరాబాద్‌లోని ప్రధాన హాస్పిటళ్లపై రోగుల ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల అవసరాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అంకాపూర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని కోరగా, దానికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ పీహెచ్‌సీ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నందిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేయాలని, ఇందల్వాయిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలు చేసిన ప్రతిపాదనలను కూడా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టిందని మంత్రి వెల్లడించారు. ఇటీవలే జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటళ్లలో 18 మంది గైనకాలజిస్టులు, 22 మంది అనస్థీషియా స్పెషలిస్టులు, 22 మంది పిల్లల వైద్య నిపుణులను నియమించామని తెలిపారు. అదేవిధంగా సుమారు 330 మంది నర్సింగ్ ఆఫీసర్లను పోస్టింగ్ ఇచ్చామని చెప్పారు. ఈ నెలాఖరు నాటికి జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, రేడియాలజీ తదితర విభాగాల్లో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకాలు పూర్తి చేస్తామని, జిల్లాలో వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రభుత్వ హాస్పిటళ్లలో మానవ వనరులు (హెచ్ఆర్), మౌలిక వసతులు, అత్యాధునిక వైద్య పరికరాలు, మెడిసిన్స్, డయాగ్నస్టిక్ సేవలను సమగ్రంగా బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ దిశగా ప్రజాప్రతినిధులు కూడా తమ వరిధిలోని ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, పి. సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, పైడి రాకేశ్‌రెడ్డి, రేకులపల్లి భూపతి రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ గౌరవ్ ఉప్పల్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ ఎన్. వాణి, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ రవీందర్ నాయక్, నిజామాబాద్ డీఎంహెచ్‌వో, నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో నిర్లక్ష్యం సహించం..

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి.



జయశంకర్ భూపాలపల్లి.ఆగష్టు 03: ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో నిర్లక్ష్యం సహించబోమని, కుటుంబ సభ్యుల ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. వినియోగించుకోవాలి సోమవారం హైదరాబాద్ ఎన్నికల సంగం కార్యాలయం నుండి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ తదితర అంశాలపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు మరియు కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ఇటీవల రెండు, మూడు రోజులుగా కేంద్ర ఎన్నికల సంగం అధికారులు నిర్వహించిన నమూనా తనిఖీల్లో డిజిటలైజ్ చేసిన ఎన్యూమరేషన్ ఫారాల్లో లోపాలు గుర్తించినట్లు వెల్లడించారు. కొన్ని ఫారాల్లో వివరాలు పూర్తిగా నమోదు కాకపోవడం, సంతకాలు లేకపోవడం, మొబైల్ నంబర్లు నమోదు చేయకపోవడం, ఫొటోలు వ్యక్తుల వివరాలకు సరిపోకపోవడం, పురుషుల స్థానంలో మహిళల ఫొటోలు లేదా మహిళల స్థానంలో పురుషుల ఫొటోలు నమోదు కావడం వంటి పొరపాట్లు గమనించినట్లు తెలిపారు. ఇలాంటి నిర్లక్ష్యం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, ఈ తప్పిదాలకు బాధ్యులైన బూత్ లెవల్ అధికారులు మాత్రమే కాకుండా సంబంధిత సూపర్‌వైజర్లపైనా క్రమశిక్షణా చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిపై తగిన చర్యలు ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు.అధికారులు ప్రతి ఎన్యూమరేషన్ ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, జనన తేదీ, ఫొటో, మొబైల్ నంబర్, సంతకాలు తదితర వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కుటుంబ సభ్యుల ఓట్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాలలో ఉండడం వల్ల కొంతమంది ఓటర్లు ఓటుహక్కు వినియోగానికి ఆసక్తి చూపడం లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియలో కుటుంబ సభ్యులందరి పేర్లను ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆబ్సెంట్, షిఫ్ట్, డూప్లికేట్, మరణించిన ఓటర్ల ఫారాలు పరిష్కరించాలని సూచించారు . కలెక్టర్ కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో డిజిటలైజేషన్ ప్రక్రియ 99.55 శాతం జరిగిందని తెలిపారు. 1200 మంది ఓటరులున్న పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ కు ప్రతిపాదనలు ఇవ్వాలని ఆర్డిఓకు సూచించారు. ఆబ్సెంట్, షిఫ్ట్, డూప్లికేట్, మరణించిన జాభితా రూపకల్పనలో భాగంగా సంబంధించిన ఫారాలపై ఆయా పోలింగ్ కేంద్రాల బిఎల్ఓ ల సంతకాలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంగం ఆదేశాల మేరకు ఎన్యూమ రేషన్ ఫారాలు ర్యాన్ డం తనిఖీలు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, ఆర్డిఓ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

సత్వర పరిష్కారమే అధికారుల లక్ష్యం కావాలి అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



కరీంనగర్ ఆగష్టు 03: ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో షర్మిల, డీఆర్ఓ స్వామితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 212 దరఖాస్తులు అందగా, అత్యధికంగా కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 66, గృహ నిర్మాణ శాఖకు 44 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు, కోర్టు కేసులు అనవసరంగా పెండింగ్‌లో ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

మీ సేవ కేంద్రాలను మరింత పటిష్టం చేసి అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించాలి

మొదటిపేజీ తరువాయి...



రంగంలో అమలు చేస్తున్న సంస్కరణలను ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు అభినందించారు. రాష్ట్రంలో డిజిటల్ సామర్థ్యాల పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వినియోగం, ప్రజా సేవల నాణ్యత మెరుగుదల, డేటా గవర్నెన్స్ వంటి రంగాల్లో ప్రపంచ బ్యాంక్ అందించగల సాంకేతిక సహకారం, జ్ఞాన భాగస్వామ్యం, అంతర్జాతీయ ఉత్తమ విధానాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.దేశంలో డిజిటల్ రంగంలో పెట్టుబడులకు హర్యానా, తెలంగాణ రాష్ట్రాలు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్న ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు, సుమారు రూ.2,000 కోట్ల పెట్టుబడుల కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (ఆఖ్ఖీలు) సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.టి-ఫైబర్ (ఁ-ఈతిఎవతీ)పై సమీక్షఅనంతరం టి-ఫైబర్ ప్రాజెక్టు పురోగతిపై ప్రధాన కార్యదర్శి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవల విన్తరణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.టి-ఫైబర్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన డిజిటల్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో ప్రాజెక్టు అమలులో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ సమావేశంలో ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దూరిశెట్టి, ప్రపంచ బ్యాంక్ డిజిటల్?ఆసియా పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్‌చందానీ, టి-ఫైబర్ ఎం.డి., సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి ఆలయం వద్ద జోగినిలకు అవమానం

మొదటిపేజీ తరువాయి...



జోగిని శ్యామల కోరారు. ఈ క్రమంలో ఉజ్జయిని మహంకాళి ఆలయం ముందు జోగినిలు సోమవారం ధర్నా చేపట్టారు. ఆదివారం బోనాల వేడుకల్లో జోగినిలను అవమానపరిచారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే జోగిని శ్యామలను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు జోగినిలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. బ్యారికేడ్లు తొలగించుకుని మహంకాళి ఆలయంలోకి జోగినిలు ప్రవేశించారు. మహంకాళి ఆలయం ముందు జోగినిల ఆందోళనతో ఆలస్యంగా రంగం కార్యక్రమం ప్రారంభమైంది. జోగినిల ఆందోళనతో అమ్మవారి ఆలయం ముందు గందరగోళ వాతావరణం నెలకొంది. జోగినిలను చర్చలకు పిలిచి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండోమెంట్ ఉన్నతాధికారులు మాట్లాడారు. ఆందోళనను విరమించాలని జోగినిలను మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్

మొదటిపేజీ తరువాయి...



పాలైన తర్వాత ఆయనకు కనీసం రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ పదవి అయినా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. సంతోష్ రావు, దామోదర్ రావు వంటి వారికి పదవులు కట్టబెట్టిన బీఆర్ఎస్ నాయకత్వం, పెద్ది సుదర్శన్ రెడ్డిని ఎందుకు విస్మరించిందని ఆయన ప్రశ్నించారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ది సుదర్శన్ రెడ్డిని వైద్య చికిత్స కోసం వరంగల్ నుంచి హైదరాబాద్కు తరలించేందుకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసిందని, ఆయన అంత్యక్రియలను అధికారిక పోలీసు లాంఛనాలతో నిర్వహించి గౌరవించిందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేశారు. ఉద్యమకారులను కేవలం ఓట్ల కోసం వాడుకుని, అధికారం, కీలక పదవులన్నీ కల్వకుంట్ల కుటుంబమే అనుభవించడం బీఆర్ఎస్ కు అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. మరణాలను సైతం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్న బీఆర్ఎస్ పార్టీకి రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు మరోసారి గుణపాఠం చెప్పడం ఖాయమని పొంగులేటి ధ్వజమెత్తారు.

ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు



జననినాదం,ఉట్నూర్ ఆగష్టు 03: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నమన్వయంతో త్వరితగతిన వరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు అధికారులను ఆదేశించారు.సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల వినతులను ఆయన స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఉట్నూర్ మండలం హస్నాపూర్ గ్రామానికి చెందిన కిరణ్ తనకి గ్రామానికి పై చదువుల నిమిత్తం ల్యాప్ టాప్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం చౌపన్ గూడ గ్రామానికి చెందిన కోర్కెట బల్లహర్ష తనకు కిరాణ దుకాణం లోన్ ఇపించమని కోరారు. కేరెమెరి మండలం శక్కారం గూడ గ్రామానికి చెందిన ఆడే భూదేవి తనకి పై చదువు ల కొరకు ఆర్థిక సహాయం కల్పించామని విజ్ఞప్తి చేశారు.ఉట్నూర్ మండలం దంతన్ పల్లి గ్రామానికి చెందిన మెస్రం శ్రీరాం తనకి వట్టా ఇపించమని దరఖాస్తు అందజేశారు.అదేవిధంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల లబ్ధి, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యల పరిష్కారం తదితర అంశాలపై తమ వినతిపత్రాలను సమర్పించారు.ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ప్రాజెక్టు అధికారి మంద మకరందు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో యాగంటి ఈశ్వరునికి కుంభాభిషేకం
మంచి వర్షాల కోసం ప్రత్యేక పూజలు.

తుగ్గలి,03: మండల కేంద్రమైన తుగ్గలిలో వరిమడులలో గల యాగంటి ఈశ్వరుడికి భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు కుంభాభిషేక మహోత్సవంను సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. మండలంలో మంచి వర్షాలు కురవాలని,పంటలు సుభిక్షంగా పండాలని గ్రామ ప్రజలు సంకల్పించి ఈ పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.వేద పండితులు శంకర్,సతీష్ స్వాముల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల నడుమ మహానంది పుణ్య జలాలతో శివలింగానికి కుంభాభిషేకం జరిపించారు. నిత్య భజనలతో ఓం నమశ్శివాయ అనే నినాదాలతో దేవాలయ ప్రాంగణం మారుమోగిపోయింది. కుంభాభిషేకం అనంతరం యాగంటి ఉమామహేశ్వరునికి మహా రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్లు వేద పండితులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం అందరికీ అన్నదానం నిర్వహించారు. దేవుని కృపతో రైతులకు అనుకూల వర్షాలు కురిసి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

2వ విడత ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

ఎంపీడీవోలతో వీడియో ద్వారా సమీక్ష
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచన ... కలెక్టర్ హరిత ఆదేశం

జిల్లా కలెక్టర్ కె.హరిత



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగస్టు 03: ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో గృహ నిర్మాణాలు,లబ్ధిదారులడెస్క్,క్షేత్రస్థాయిపరిశీలనలను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. సోమవారంకలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మండల అధికారులతో పురోగతిని సమీక్షించారు.రెండో విడతలో డెస్క్ పరిశీలనను అత్యంత వేగంగా పూర్తి చేయాలని సూచించిన కలెక్టర్.. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో 10లోపు, కెరమెరి మండలంలో 13 దరఖాస్తులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నందున మంగళవారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. సిర్పూర్-టి, కౌటాల, బెజ్జూర్, పెంచికల్‌పేట్, వాంకిడి, లింగాపూర్, రెబ్బెన మండలాల్లో 100లోపు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నందున శనివారం సాయంత్రంలోగా పరిశీలన పూర్తి చేయాలని సూచించారు.
జాబితాలో లేని అర్హులైన హట్‌డ్వెల్లర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి, ఫొటోలతో సహా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాల్లోని లబ్ధిదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన 500 రూఫ్ రీప్లేస్‌మెంట్ ఇళ్ల పనులను వేగవంతం చేయాలని, గోడలు బాగుండి పైకప్పు మాత్రమే మార్చాల్సిన ఇళ్లను గుర్తించి ప్రాధాన్యతతో పనులు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఆర్‌సీసీ లెవల్‌లో ఉన్న 2,712 ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, జైనూర్, కాగజ్‌నగర్, కెరమెరి ప్రాంతాల్లో కొనసాగుతున్న నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బిల్లుల చెల్లింపులపై ఎలాంటి సందేహాలు అవసరం లేదని, ప్రభుత్వం నుంచి నిధులు సకాలంలో విడుదలవుతాయని తెలిపారు. ఈ విషయంపై గుత్తేదారులు, లబ్ధిదారులకు అవగాహన కల్పించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా డెస్క్, క్షేత్రస్థాయి పరిశీలనలు పూర్తి చేసి ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి నివేదికలు సమర్పించాలని సూచించారు

ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయండి

గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ హరిత ఆదేశం



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగస్టు 03: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి, డిజిటలైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఎన్యుమరేషన్ ఫారాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించి, సమాచారాన్ని స్పష్టంగా నమోదు చేయాలని చెప్పారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎలాంటి జాప్యం లేకుండా అన్ని పనులను సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు

సేంద్రియ సాగుపై రైతులకు క్షేత్ర సందర్శన



జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి ఆగస్టు03: ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఓ ఎఫ్ ఐ సహకారంతో సిర్పూర్ (యు) మండలంలోని వుల్లారా, నీతాగొంది గ్రామపంచాయతీల రైతులు సోమవారం కెరమెరి మండలంలోని కేంద్రే బాలాజీ సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న వివిధ పంటలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడిన కేంద్రే బాలాజీ సేంద్రియ వ్యవసాయంలో అనుసరిస్తున్న సాగు విధానాలు, పంటల నిర్వహణ, సేంద్రియ ఎరువుల వినియోగం, చీడపీడల నివారణ చర్యలు, పంటల సంరక్షణ పద్ధతులపై వివరించారు. క్షేత్రంలో సాగు చేస్తున్న ప్రతి పంటను చూపిస్తూ వాటి ప్రత్యేకతలు, సేంద్రియ సాగు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ క్షేత్ర సందర్శన ద్వారా సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్లు బెరిగెడి సతీష్, రాథోడ్ గణేష్‌తో పాటు రైతులు పాల్గొన్నారు

నషా ముక్త్ యువతతోనే వికసిత్ భారత్

వ్యసనాలకు దూరంగా ఉండాలి
: ఎమ్మెల్యే కోవ లక్ష్మి



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగస్టు 03: ఆసిఫావికసిత్ భారత్ లక్ష్య సాధనకు యువత ముందుగా మద్యం, డ్రగ్స్, తంబాకు వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి పిలుపునిచ్చారు.సోమవారం, జిల్లా యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ ఆధ్వర్యంలోని నెహ్రూ యువ కేంద్రం, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన "నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్" కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.దేశాభివృద్ధికి యువత కీలక శక్తిగా నిలవాలంటే వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని సూచించారు. "చదువునే మీ నిజమైన నషాగా మార్చుకోండి. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోండి" అని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. ట్రైబల్ బాలికల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, డీఆర్‌పీ రాథోడ్ నరేష్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. శారద, బీఈడ్ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులు పెద్ద సంఖ్యలో హాజరై వ్యసన నిర్మూలనపై అవగాహన కల్పించే ప్రతిజ్ఞ చేశారు.

ఒకటో తేదీనే జీతాలు.. సీఎం నిర్ణయానికి ఉద్యోగుల హర్షం



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగస్టు 03: ప్రభుత్వ శాఖల్లో అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఫోర్త్ క్లాస్ ఉద్యోగులకు ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఒకటో తేదీనే వేతనాలు జమ చేయడాన్ని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క స్వాగతించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆత్రం సుగుణక్కను శాలువాతో సన్మానించారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి స్వీట్లు తినిపించి సంబరాలు నిర్వహించారు.ఉద్యోగులు మాట్లాడుతూ.. గతంలో వేతనాలు ఆలస్యంగా అందడంతో కుటుంబ నిర్వహణలో ఇబ్బందులు ఎదురయ్యేవని, ప్రస్తుతం ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు జమ కావడంతో ఆర్థిక ప్రణాళిక సులభమైందని తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అవుట్‌సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టేకం ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు అరిగేల కొట్టయ్య, భీంరావు, బిలాజీరావు, కె. హవే, రామ్‌చందర్, ఎ. భరత్, కనక తుకారాం, ప్రణయ్, ఆత్రం అర్జు, దిందార్ షావు, హీరాబాయి, రాజేశ్వరి, గంగాదేవి, తారాబాయి, నాగుబాయి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలంతో రూ.4.46 లక్షల ఆదాయం



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగస్టు 03: జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహనాల బహిరంగ వేలం విజయవంతంగా పూర్తై ప్రభుత్వానికి రూ.4,46,260 ఆదాయం సమకూరినట్లు జిల్లా అటవీ అధికారి బాలమణి తెలిపారు.ఈ ఏడాది జనవరి 30న జిల్లా అటవీ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ వేలంలో మొత్తం 32 వాహనాలను విక్రయానికి ఉంచగా, వాటిలో 31 వాహనాలు విజయవంతంగా విక్రయమైనట్లు పేర్కొన్నారు. ఈ విక్రయాల ద్వారా ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ అటవీ డివిజన్లకు కలిపి రూ.4,46,260 ఆదాయం లభించినట్లు తెలిపారు.వేలంలో పాల్గొనేందుకు మొత్తం 96 టెండర్ దరఖాస్తు ఫారాలను విక్రయించామని, ఒక్కో దరఖాస్తు ధర రూ.590 చొప్పున రూ.56,640 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో వేలం ప్రక్రియ నిర్వహించామని, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే దిశగా ఈ కార్యక్రమం విజయవంతమైందని జిల్లా అటవీ అధికారి తెలిపారు.

ప్రైమరీ విద్య నాణ్యతపై దృష్టి

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మార్మాట్
ఇన్స్ట్రక్టర్లకు నాలుగు రోజుల జిల్లా స్థాయి శిక్షణ



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగస్టు 03: ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో చిన్నారులకు నాణ్యమైన విద్య అందేలా ఇన్స్ట్రక్టర్లు కృషి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ సూచించారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో సోమవారం జిల్లాలోని 118 ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలల ఇన్స్ట్రక్టర్లకు ఏర్పాటు చేసిన నాలుగు రోజుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చిన్నారుల జీవితంలో తొలి ఐదేళ్లు అత్యంత కీలకమైన దశ అని, ఈ సమయంలో అందించే విద్య వారి భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు. ప్రీ-ప్రైమరీ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. పిల్లలతో ప్రేమ, ఆప్యాయత, ఓర్పుతో వ్యవహరిస్తూ ఆటలు, పాటలు, కథలు, సంభాషణలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా అభ్యాసాన్ని ఆనందదాయకంగా మార్చాలని సూచించారు. ప్రతి చిన్నారిలోని ప్రతిభను గుర్తించి వారి సమగ్ర వికాసానికి కృషి చేయాలని కోరారు.శిక్షణలో బాలల మనోవిజ్ఞానం, ఆటల ఆధారిత బోధన, భాషా వికాసం, సంఖ్యా అవగాహన, తరగతి గది నిర్వహణ, బోధన-అభ్యసన సామగ్రి వినియోగం, తల్లిదండ్రులతో సమన్వయం వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేసి ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ విద్యను మరింత నాణ్యంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహేశ్వర్, రిసోర్స్ పర్సన్లు శంకర్, చౌదరి వెంకటేష్, ఝాన్సీ రాణి, వెంకటేష్‌తో పాటు జిల్లాలోని ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

చింతల మాదర జలపాతానికి మెరుగైన వసతులు కల్పించాలి

మందగూడ సర్పంచ్ తుంరం గోపాల్
ప్రత్యేక గ్రామసభలో తీర్మానాలు



జననినాదం, తిర్యాణి 03: చింతల మాదర జలపాతం నిర్వహణలో పారదర్శకత పాటిస్తూ సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మందగూడ గ్రామ సర్పంచ్ తుంరం గోపాల్ అన్నారు. సోమవారం ఆయన అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో జలపాతానికి సంబంధించిన పలు కీలక తీర్మానాలు చేశారు. జలపాతం వద్ద ఈటీసీ (ఎంట్రీ టికెట్ కలెక్షన్) పాత విధానాన్నే కొనసాగించాలని గ్రామసభ నిర్ణయించింది. 2024 నుంచి 2026 వరకు జమ అయిన ఆదాయానికి సంబంధించిన పూర్తి లెక్కలను గ్రామ ప్రజలకు వెల్లడించాలని, ఇకపై ప్రతి రోజు వసూలయ్యే మొత్తాన్ని అదే రోజు నోటీసు బోర్డుపై ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానించింది.సందర్శకుల సౌకర్యార్థం చెత్త కుండీలు, స్వచ్ఛమైన తాగునీటి వసతి, విశ్రాంతి కేంద్రాలు, వాష్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలని, టికెట్ కౌంటర్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పారదర్శకత పెంచాలన్నారు. జలపాతం పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణను ప్రతిరోజూ చేపట్టాలని, జలపాతం ప్రారంభమైన రోజు నుంచి సీజన్ ముగిసే వరకు వచ్చే ఆదాయంలో 50 శాతం గ్రామపంచాయతీ అభివృద్ధికి, మిగిలిన 50 శాతం జలపాతం అభివృద్ధి, నిర్వహణకు వినియోగించాలని తీర్మానించామన్నారు. సందర్శకుల భద్రత దృష్ట్యా ప్రమాదాల నివారణకు గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరినట్లు ఆయన తెలిపారు. గ్రామసభ తీర్మానాలను ప్రభుత్వం, సంబంధిత శాఖలు వెంటనే అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలపై సత్వర చర్యలు

క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు 03: ప్రజావాణిలో స్వీకరించిన వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్జీదారులకు త్వరితగతిన న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె. హరిత ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మార్మాట్, ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దానర వేణుతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ప్రజావాణిలో జిల్లాలోని పలు మండలాల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులు అందాయి. లింగాపూర్ మండలం పిట్టగూడ గ్రామంలో వర్షాకాలంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరారు. పెంచికల్‌పేట్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 అంబులెన్స్ ఏర్పాటు చేయాలని వినతి అందింది. రెబ్బెన మండలం దేవలగూడ వద్ద మూసివేసిన యూ-టర్న్‌ను తిరిగి ప్రారంభించాలని స్థానికులు కోరారు.దహేగాం మండలం కమ్మర్‌పల్లి గ్రామానికి చెందిన సజ్జాత్ అలీ ఖాన్ తమ కుటుంబానికి చెందిన సర్వే నంబర్ 21లోని 12.2320 ఎకరాల భూమికి సంబంధించి విరాసత్ హక్కుల పట్టా మార్పిడిని నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. కెరమెరి మండలం సాంగ్వి గ్రామానికి చెందిన మొహర్లె రమేష్



2024లో పూర్తి చేసిన సీసీ రోడ్డు పనులకు సంబంధించిన బకాయిలు విడుదల చేయాలని కోరారు.వాంకిడి మండలం గోయాగాం గ్రామంలో తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దులోని నాగదేవత భీమన్న ఆలయం సమీప జాతీయ రహదారిపై తొలగించిన బోర్‌వెల్ స్థానంలో కొత్త బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని గ్రామస్థులు వినతి సమర్పించారు. రెబ్బెన మండలం గంగాపూర్‌కు చెందిన పుల్లుభాయి తన మూడెకరాల భూమిలో అటవీ శాఖ మొక్కలు నాటేందుకు ప్రయత్నిస్తున్నందున జాయింట్ సర్వే నిర్వహించి కొత్త పట్టా ఇవ్వాలని కోరారు. గోల్లేటి గ్రామానికి చెందిన జరుపుల జుమ్లిభాయి తన భర్త మృతిచెందిన నేపథ్యంలో ఆయన పేరిట ఉన్న అటవీ హక్కు పత్రాన్ని తన పేరిట మార్చాలని దరఖాస్తు చేశారు. సిర్పూర్ మండలం మహాగావ్ గ్రామానికి చెందిన రాము రైతు భరోసా నిధులు జమ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జీతం కోసం ఎదురుచూపులు..

విధులపై భారం..వేతనాలు లేక వీబీజీ--రాంజీ సిబ్బంది అష్టకష్టాలు

20 ఏళ్ల సేవలకు గుర్తింపు లేదు.. ఉద్యోగ భద్రత, పే స్కేల్ ఇప్పటికీ కలగానే

మూడు నెలలుగా జీతాలు బకాయి.. నిరసనలకే పరిమితమైన వినతులు



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు 03: గ్రామాల్లో ఉపాధి హామీ పనులు సజావుగా సాగాలంటే క్షేత్రస్థాయిలో వీబీజీ--రాంజీ (పూర్వపు ఉపాధి హామీ పథకం) సిబ్బంది కీలకంగా వ్యవహరిస్తారు. కూలీల హాజరు నమోదు నుంచి పనుల కొలతలు, ఆన్‌లైన్ నమోదు, సాంకేతిక పర్యవేక్షణ, బిల్లుల ప్రక్రియ వరకు వారి బాధ్యతలే. అలాంటి సిబ్బందే ఇప్పుడు నెలల తరబడి జీతాలు అందక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. కుటుంబ పోషణ, పిల్లల చదువులు, ఇంటి అద్దెలు, బ్యాంకు ఈఎంఐలు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. విధులు నిర్వర్తిస్తూనే జీవన పోరాటం చేయాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం జూలై నుంచి వీబీజీ--రాంజీ పేరుతో కొనసాగిస్తోంది. పేరు మారినా, సిబ్బంది సమస్యల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదని ఉద్యోగులు చెబుతున్నారు. వేతనాల విడుదలలో జాప్యం, ఉద్యోగ భద్రత లేకపోవడం, పే స్కేల్ అమలు కాకపోవడం వంటి సమస్యలు ఏళ్లుగా వెంటాడుతున్నాయని పేర్కొంటున్నారు.278 మంది సిబ్బందిపై ప్రభావం..జిల్లాలో 148 మంది క్షేత్ర సహాయకులు, 74 మంది సాంకేతిక సహాయకులు, ఆరుగురు ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు, 37 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 11 మంది అదనపు కార్యక్రమాల అధికారులు కలిపి మొత్తం 278 మంది పనిచేస్తున్నారు. వీరందరికీ రెండు నుంచి మూడు నెలలుగా వేతనాలు అందడం లేదని సమాచారం. ఇప్పటికే అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నామని, ఇక పరిస్థితి చేయి దాటుతోందని పలువురు ఉద్యోగులు చెబుతున్నారు.

20 ఏళ్ల సేవ.. కానీ శాశ్వత భరోసా లేదు...

ఉపాధి హామీ పథకం ప్రారంభమైనప్పటి నుంచి చాలామంది సిబ్బంది దాదాపు రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్నారు. అయినప్పటికీ ఉద్యోగ భద్రత, క్రమబద్ధీకరణ, పే స్కేల్ వంటి అంశాలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. ప్రతి నెలా జీతం ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితిలో విధులు నిర్వహిస్తున్నామని సిబ్బంది వాపోతున్నారు.

వినతులు.. నిరసనలు.. స్పందన కరువు

సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే జిల్లా కలెక్టర్, డీఆర్‌డీఓను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. అయినా వేతనాల విడుదలపై స్పష్టత రాకపోవడంతో ఆందోళన బాట పట్టారు. గత నెల 27 నుంచి ఈ నెల 6 వరకు దశలవారీ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలు విడుదల చేయడంతో పాటు ఉద్యోగ భద్రత, పే స్కేల్ అమలుపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఇవే సిబ్బంది డిమాండ్లు పెండింగ్‌లో ఉన్న రెండు మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలి.ఉద్యోగ భద్రత కల్పించి సేవలను క్రమబద్ధీకరించాలి.పే స్కేల్ అమలు చేయాలి.ప్రతి నెలా నిర్ణీత తేదీన వేతనాలు చెల్లించే విధానం అమలు చేయాలి.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి.

క్షేత్ర సహాయకులు	148
సాంకేతిక సహాయ కులు	78
కంప్యూటర్ ఆపరేటర్లు	37
ఇతర అధికారులు	11
ఇంజనీరింగ్ సిబ్బంది 06	06
మొత్తం	278

ఏళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగ భద్రత లేదు

గోగు మల్లయ్య జేఏసి జిల్లా అధ్యక్షులు

ప్రతినెలా వేతనాలు అందరంక పోవడంతో కుటుంబ పోషణ రోజుకి కష్టతరమవుతుంది. ఇట్టి విషయంపై గతంలో పలుమార్లు అధికారులను కలిసి విన్నవించినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోతుంది. ఏళ్లుగా ఈ పథకంలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రతపై ఎలాంటి స్పందన లేదు. వేతనాలు సకాలంలో అందగా ఆర్థిక అపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నాంపే స్కేల్ తో పాటు అనేక సమస్యలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి.



గిరిజన పేద ప్రజలకు భూములు పంపిణీ చేయాలి

గిరిజన సమాఖ్య డిమాండ్, వినతి పత్రం సమర్పణ

నరసరావుపేట,03: వినుకొండ నియోజకవర్గంలోని గల బొల్లాపల్లి మండలం గండి గనుమల గ్రామ సర్వేనెంబర్ 430 లో ప్రభుత్వ బంజర భూమి ఏ 169.80 సెంట్లు కలదు. కొంతకాలం క్రితం గిరిజన, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేసి అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ మేరకు సర్వే చేస్తామని రెవిన్యూ అధికారులు ఇంతవరకు చేపట్టడం లేదని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో డిఆర్ఓ అద్దయ్యకు సోమవారం వినతి పత్రం అందజేయడం జరిగింది. గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ కి అనేకసార్లు అర్జీలు ఇవ్వడం జరిగింది. నేటి వరకు రెవిన్యూ పరంగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆ భూమి కొంతమేరకు గిరిజన ప్రజలు సాగు చేసుకుంటున్నారు. మరి కొంత భూమి బీడుగా ఉంది. నిరుపేదలైన గిరిజన ప్రజలకు భూ పంపిణీ చేస్తే వారి జీవన



భృతికి ఉపయోగ పడుతుందన్నారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమగ్ర సర్వే జరిపి, నిరుపేద గిరిజనులకు భూములు పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి కోయ శ్రీన, ఉపాధ్యక్షులు పాలపర్తి కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ నాయకులు బి. రాంబాబు నాయక్, తోపాటు పలువురు పాల్గొన్నారు.

ముందస్తు పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలి

సిద్దిపేట 03: సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో ఐదు డెంగ్యూ వ్యాధులు నమోదయ్యాయని వాటి సంఖ్య పెరగకుండా వాటిని నిరోధించేందుకు అన్ని గ్రామాలు మున్సిపాలిటీలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించేలా చూడాలన్నారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రెండు రోజులు కచ్చితంగా డ్రై డే కార్యక్రమాలు నిర్వహించి వర్షం నీరు నిలువ లేకుండా చూడాలన్నారు. పంచాయతీ శాఖ సహకారంతో ఈనెల 4వ తేదీ మంగళవారం రోజు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక పారిశు



ధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి నిలువ నీరు లేకుండా చూసుకోవాలని చెత్తాచెదారం తొలగించాలని అన్నారు. డెంగ్యూ వ్యాధి నమోదైన జిల్లాలోని గ్రామాలలో వెంటనే డోర్ టు డోర్ ఫీవర్ సర్వే నిర్వహించి, ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బోధనా నైపుణ్యాల పెంపునకు శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయి

ఉపాధ్యాయులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

డీడీ జాదవ్ అంబాజీ, ఏసీఎంఓ పి. ఉద్ధవ్

ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ ప్రారంభం

జననినాదం,ఆసిఫాబాద్ 03: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాలను మరింత మెరుగువరుచుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు వృత్తాంతర శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏసీఎంఓ) పి. ఉద్ధవ్ అన్నారు. సోమవారం ఆసిఫాబాద్‌లోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గణిత, ఫిజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులకు ఐదు రోజుల కెపాసిటీ బిల్డింగ్ అండ్ ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని





ప్రారంభించి వారు మాట్లాడారు. ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు రెండో విడతలో ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సబ్జెక్టు ఆధారిత బోధనా నైపుణ్యాలు, సామర్థ్యాధారిత బోధన, అభ్యసన ఫలితాల సాధన, వినూత్న బోధనా విధానాలు, తరగతి గది నిర్వహణ, మూల్యాంకన పద్ధతులు, విద్యార్థి కేంద్రీకృత బోధన వంటి అంశాలపై సబ్జెక్టు నిపుణులు, డీఆర్పీలు శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. ఉపాధ్యాయులు శిక్షణలో చురుకుగా పాల్గొని ఆధునిక బోధనా పద్ధతులను అలవర్చుకోవడంతో పాటు వాటిని తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈ నెల 7వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.

భూభారతి ఎఫ్టిఎస్ సిబ్బంది ఆందోళన

తొలగింపు ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి

కరీంనగర్ ఆగస్టు 03: కరీంనగర్ జిల్లాలోని భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ (ఎఫ్టిఎస్)లో 7 మందిని ఉద్యోగాల నుంచి తొలగించే ప్రతిపాదనపై సిబ్బంది తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 2018 నుంచి భూ రికార్డుల నిర్వహణ, రిజిస్ట్రేషన్ ప్రక్రియల్లో కీలక సేవలు అందిస్తున్న తమను కొనసాగించాలని కోరారు. తమ స్థానంలో జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చి బాధ్యతలు అప్పగించాలనే నిర్ణయాన్ని వ్యతిరేకించారు. అలాగే గత 15 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని, మొత్తం 18 మంది ఎఫ్టిఎస్ సిబ్బందిని విధుల్లో కొనసాగిస్తూ తొలగింపు ప్రతిపాదనను ప్రభుత్వం ఉ



పసంహరించుకోవాలని ముఖ్యమంత్రి, జిల్లా యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు.

ప్రజలను తప్పుత్రోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

రామడుగు03: బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు తో సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి విడుదల చేసిన నీళ్లను కాళేశ్వరం నీళ్లు అని తెలంగాణ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుల వైఖరిని ఖండిస్తూ రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయం లో గోదావరి నది మీద శ్రీరాం సాగర్ శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు లను నిర్మించి తెలంగాణ ను సస్యశామలం చేయడం జరిగిందన్నారు.ఈ బిఆర్ఎస్ అధికారం లో వున్నప్పుడు లక్ష కోట్ల ప్రజా ధనాన్ని వృధా చేసి కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు అది కుంగి పోయిందని నీటిని ఎత్తితే ప్రాజెక్టు భారీ ప్రమాదానికి గురి అవుతుందని జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డిఎస్ఏ) స్వయంగా నివేదిక పంపించడం జరిగిందన్నారు. కానీ ఈ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన రాష్ట్ర ప్రజలు మీ నాయకుడిని మీ పార్టీని రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరని ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ నువ్వు ఎన్ని విష ప్రచారాలు చేసిన ఈ సారి నియోజక వర్గం లో నీకు డిపాజిట్ కూడా రాదని అసలు నీకు ఫస్ట్ మీ పార్టీ లో టికెట్ ఇస్తారో లేదో అనే అనుమానం మీదనే వుందట మీ అధిష్ఠానం నువ్వు కూడా నీతులు చెప్తే ఎలా అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్ ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోల రమేష్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్ప శ్రీనివాస్ రెడ్డి మంత్రి మహేందర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ నాగభూషణ్ రెడ్డి సువిన్ యాదవ్ ఉప్పని అంజని ప్రసాద్ ఆరు మండలాల మార్కెట్ కమిటీ పాలకవర్గం సింగిల్ విండో పాలకవర్గం రైతులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జననినాదం

మంగళవారం 04 ఆగష్టు 2026

డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీకి సన్మానం



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగస్టు 03: కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీను ఆదివాసీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం, విద్య, ఉపాధి, మౌలిక వసతులు తదితర ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆదివాసీ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు డిప్యూటీ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జాదవ్ అంబాజీ హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గిరిజన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆదివాసీ నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

డిజిటలైజేషన్‌లో పొరపాట్లకు తావివ్వొద్దు

ఒకే కుటుంబం ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండాలి
సీఈఓ సుదర్శన్ రెడ్డి



జననినాదం,ఆదిలాబాద్03: ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి తప్పులు దొర్లకుండా వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో ఖచ్చితత్వానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి వివరాన్ని నిశితంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో నమోదై ఉంటే, వారందరినీ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా రేషనలైజేషన్ పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆర్.ఎస్. చిత్రు, డీఆర్వో స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

పంగిడి మాధర సర్పంచ్ ఆత్రం రాధా
రాజగూడలో కమ్యూనిటీ షెడ్డుకు భూమిపూజ



జననినాదం,తిర్యాణి 03: గ్రామాల అభివృద్ధిలో భాగంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని పంగిడి మాధర సర్పంచ్ ఆత్రం రాధా అన్నారు. తిర్యాణి మండలం పంగిడి మాధర గ్రామపంచాయతీ పరిధిలోని రాజగూడ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ప్రత్యేక చొరవతో కమ్యూనిటీ షెడ్డి నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కమ్యూనిటీ షెడ్డును నిర్మిస్తున్నమని, వివాహాలు, గ్రామ సభలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రామాభివృద్ధి పనుల్లో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు తుంరం గోపాల్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతుల జోలికెళ్తే ఖబడ్దార్

దున్నపోతు మీద వాన పడ్డట్లు వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే వినోద్
అటవీ అధికారులకు
బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి హెచ్చరిక



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 03: గత అనేక సంవత్సరాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూముల్లో అటవీశాఖ అధికారులు జోక్యం చేసుకొని వారిని వేధిస్తూ, అక్రమ కేసులు బనాయిస్తు ఆక్రమించుకుంటుంటే స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ దున్నపోతు మీద వర్షం పడ్డట్లుచలనం లేకుండా వ్యవహరిస్తున్నారని, అటవీశాఖ అధికారులు రైతుల భూములు కబ్జా చేస్తే ప్రతి దాడులు చేయడానికి కూడా వెనుకాడరని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పీటీసీల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి హెచ్చరించారు. ఈ రోజు వేమనపల్లి మండలం బుయ్యారం శివారులోని రైతుల భూములను బిజెపి మండల అధ్యక్షుడు రవికుమార్, బిజెపి నాయకులు పులగం తిరుపతి, కేశవరెడ్డి, గోవర్ధన్, లావణ్య, శ్రావణ్ కుమార్, నర్సింగ్ తదితరులతో కలిసి పరిశీలించారు. గత యాభై ఏళ్లుగా అనేక మంది రైతులు సాగు చేస్తున్న భూములను అటవీ శాఖ అధికారులు అక్రమంగా ఆక్రమించుకొని వారికి ఉపాధి లేకుండా చేస్తున్నారని అన్నారు. వారికి ప్రభుత్వం పట్టాలు కూడా మంజూరు చేసిందని తెలిపారు. అప్పటి నుండి రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. అటవీశాఖ అధికారులు ఇటీవల జోక్యం చేసుకొని రైతుల పై తప్పుడు కేసులు నమోదు చేసి జైలుకు పంపి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని చేల్లల్లోకి వెళ్లకుండా సాగు చేయకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. దీనివల్ల పేద రైతులు కష్టాలు పడుతున్నారని అన్నారు. వారికి అన్ని హక్కులున్నా అటవీశాఖ అధికారులు అడ్డుకోవడం శోచనీయం అన్నారు. అటవీశాఖ అధికారులు రైతుల జోలికి పోవద్దని హెచ్చరించారు. అటవీశాఖ కార్యాలయాని కిబాధిత రైతులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ రోజు రైతులతో కలిసి వారి భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముల్కల సత్యనారాయణ, ముడిమడుగుల శంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

10 కోట్ల ధాన్యం బకాయిలు...రోడెక్కిన రైతన్నలు



జననినాదం మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 3: ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని విక్రయించారు... కానీ ఇప్పటికీ కష్టార్జితానికి ప్రతిఫలం అందలేదు. కోట్ల రూపాయల బకాయిల కోసం రైతులు రోడ్డెక్కారు. వ్యాపారి ఇంటి ముందు ఆందోళనకు దిగడమే కాకుండా ఇంట్లోని సామాగ్రిని బయటకు తీసి దహనం చేశారు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణంలో రైతుల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. దండేపల్లి మండలానికి చెందిన రైతుల నుంచి సుమారు 10 కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వ్యాపారి అక్కెనపల్లి శ్రీధర్, డబ్బులు చెల్లించకుండా పరారయ్యాడని బాధిత రైతులు ఆరోపించారు. ఏడాది గడిచినా తమకు రావాల్సిన బకాయిలు అందకపోవడంతో ఆగ్రహించిన రైతులు సోమవారం వ్యాపారి ఇంటి వద్దకు చేరుకుని నిరసన చేపట్టారు. ఇంట్లోని కొన్ని వస్తువులను బయటకు తీసుకువచ్చి ఇంటి ముందు వేసి నిప్పంటించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ఇప్పటికీ డబ్బులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారి శ్రీధర్‌పై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తమకు రావాల్సిన మొత్తం బకాయిలను వెంటనే చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం రైతులు ర్యాలీగా బయలుదేరి, వ్యాపారి శ్రీధర్‌కు రైస్‌మిల్ భాగస్వామిగా ఉన్న పాలకుర్తి రామున్న ఇంటి వద్దకు చేరుకుని ఆయనను నిలదీశారు. రైస్‌మిల్లులో శ్రీధర్‌కు ఉన్న వాటాకు సంబంధించిన డబ్బులను రైతులకు చెల్లించాలని, లేకపోతే రైస్‌మిల్లుకు తాళం వేస్తామని హెచ్చరించారు.
తర్వాత నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. వ్యాపారి పరారీలో ఉండగా... తమ కష్టార్జితానికి న్యాయం చేయాలంటూ రైతులు చేపట్టిన ఈ ఆందోళన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

దాడులు ఉద్యమాలకు దారితీస్తాయి

ప్రభుత్వం వెంటనే స్పందించాలి
ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్ రావు మొకాశి



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 03: జన్నారం మండలం ఇంధన్‌పల్లి అటవీ ప్రాంతంలో ఆదివాసి యువకులపై అటవీ శాఖ అధికారులు దాడి చేసి, వారిని రహస్య ప్రదేశంలో నిర్బంధించారనే ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్ రావు మొకాశి పేర్కొన్నారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గతంలో నిర్మల్ జిల్లా కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ గ్రామస్థులపై కూడా అటవీ అధికారులు దాడులకు పాల్పడ్డారని గుర్తు చేశారు. ఇప్పుడు ఇంధన్‌పల్లి అటవీ ప్రాంతంలో చేపలు పట్టేందుకు వెళ్లిన ఆదివాసి యువకులపై దాడి చేసి నిర్బంధించడం అత్యంత దారుణమని మండిపడ్డారు. ఇటువంటి ఘటనలు రోజురోజుకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని, ఇవి భవిష్యత్తులో మరో ఉద్యమానికి దారితీసే పరిస్థితులు సృష్టిస్తాయని హెచ్చరించారు.ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని దాడికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, గాయపడిన యువకులకు ప్రభుత్వ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించి తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అటవీ శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ప్రభుత్వం స్పందించని పక్షంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని ఆదివాసి సంఘాలు, ప్రజా సంఘాలు, వివిధ వర్గాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు.

మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి ని త్వరిత గతిన నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్



జననినాదం మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 3: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరై, నిర్మాణం జరుగుతున్న 450 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మంచిర్యాల జిల్లా జిల్లా కేంద్రంలో 500 కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజ్, 450 పడకల ఆసుపత్రి ని మంజూరు చేయించారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే నిర్మాణ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్న సందర్భంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగా మంచిర్యాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలవడం జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఈ హాస్పిటల్ నిర్మాణం పూర్తీ అయితే ఆనాటి ఎమ్మెల్యే దివాకర్ రావు కు పేరు వస్తుందని అసూయతో హాస్పిటల్ నిర్మాణం పనులు పూర్తి చేయడం లేదని అన్నారు.నిర్మాణం పూర్తి చేస్తే గతంలో దివాకర్ రావు పైన ప్రేమ్ సాగర్ రావు చేసిన వ్యాఖ్యలు అసత్యమని ప్రజలు అనుకుంటారని భావనతో, కాంట్రాక్టర్ తో పూర్తి చేయద్దని చెప్పి మరి హాస్పటల్ పూర్తి చేయడం లేదని ఆరోపించారు.
నిర్మాణ పనులు వేగవంతంగా చేసే ఉద్దేశంతో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మెడికల్ కాలేజ్ కి సంబంధించిన షెటర్లలో,హాస్పిటల్ కొరకు పనిచేసే వర్కర్స్ ఉండేవారని,కానీ ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హాస్పిటల్ నిర్మాణ పనులు ఆలస్యం కావాలనే ఉద్దేశంతో,షట్టర్స్ లో నివాసముంటున్న వర్కర్స్ ను ఖాళీ చేయించారాని తెలిపారు.అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరై,పూర్తి అయిన మెడికల్ కాలేజీని ఎలాంటి హడావిడి లేకుండా ప్రారంభించడం జరిగిందని తెలిపారు.దివాకర్ రావు,విజిత్ కుమార్ ల పై రాజకీయ కుట్రలు, కక్షలు ఉంటే తమపై తీర్చుకోవాలని,ప్రజలను ఇబ్బందులకు గురిచేయొద్దని అన్నారు.పేద ప్రజల కోసం దివాకర్ రావు తీసుకువచ్చిన హాస్పిటల్ వెంటనే పూర్తి చేసి ప్రజలకు,పేదలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.అందుబాటులోనికి తీసుకురానియెడల బిఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం తీవ్రం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, టీబీజీకేఎస్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

ఎర్ర చెరువు భూమిని కాపాడాలి.

ప్రభుత్వం కొనుగోలు చేసిన 30 ఎకరాలకు పైగా భూమి పై సమగ్ర విచారణ జరపాలి.
చెరువు అభివృద్ధి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి : టీజేఎస్ జిల్లా నాయకుడుబచ్చలి ప్రవీణ్ కుమార్



క్యాతనపల్లి జననినాదం ఆగస్టు 03: మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని ఆదిల్‌పేట్ గ్రామ పరిధిలో ఉన్న ఎర్ర చెరువు ఈ ప్రాంత రైతులకు ప్రధాన సాగునీటి ఆధారంగా నిలుస్తోందని బచ్చలి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం మందమర్రి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎర్ర చెరువు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి, దిగువన ఉన్న రైతుల భూములకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో గతంలో ప్రభుత్వం చెరువు పరిసర ప్రాంతాల్లోని 30 ఎకరాలకు పైగా పట్టా భూమిని రైతుల నుంచి కొనుగోలు చేసిందని ఆయన తెలిపారు.ప్రభుత్వ ప్రజాధనం వెచ్చించి భూమిని కొనుగోలు చేయడం వెనుక ప్రధాన ఉద్దేశం చెరువును విస్తరించడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, వర్షాకాలంలో అధిక నీటిని నిల్వ చేసి సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమేనని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే చెరువు దిగువన ఉన్న వందల ఎకరాల వ్యవసాయ భూములకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందే అవకాశం ఉందేదన్నారు.అయితే, చెరువు అభివృద్ధి కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన 30 ఎకరాలకు పైగా భూమి ప్రస్తుతం మళ్లీ ఇతరుల ఆధీనంలోకి వెళ్లినట్లు సమాచారం ఉందని, ప్రజాధనం వెచ్చించి ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమి తిరిగి ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోకి ఎలా వెళ్లిందనే అంశంపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.చెరువు అభివృద్ధి కోసం కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిని వెంటనే గుర్తించి, పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని కోరారు. ఎక్కడైనా ఆక్రమణలు జరిగి ఉంటే వాటిని తొలగించాలని, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి భూమికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని అన్నారు.ప్రభుత్వం గతంలో నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా ఎర్ర చెరువును ఆధునిక పద్ధతుల్లో అభివృద్ధి చేసి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని, తద్వారా చెరువు దిగువన ఉన్న రైతుల పొలాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని బచ్చలి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, నీటి వనరుల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిని పరిరక్షించడంతో పాటు చెరువు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పాఠశాల అభివృద్ధి పట్ల ఎంఈఓ అభినందనలు

పిడుగురాళ్ల, :పిడుగురాళ్ల మండల విద్యాశాఖ అధికారి ఎండి. ఖాసిం సోమవారం పట్టణంలోని మండల ప్రాథమిక పాఠశాల (ఎస్టీ) కాలనీ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని అందరు విద్యార్థులు ఏకరూప (యూనిఫామ్) దుస్తులు, షూస్ తో సమయపాలన పాటిస్తూ హాజరు కావడం పట్ల విద్యార్థులను అభినందించారు. పాఠశాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. ప్రసాద్ రావు, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, పాఠశాల మంచి వాతావరణంలో, మంచి మంచి సూక్తులతో, వరండా బయట కూడా మంచి బొమ్మలతో ఏర్పాటు చేయడంతో పాటు, పాఠశాలలో చక్కగా మొక్కలు నాటడం, విద్యార్థులను మంచి క్రమ శిక్షణలో పెట్టడం, దాతల సహకారంతో చక్కటి గేటు ఏర్పాటు చేయడం , ప్రధానోపాధ్యాయులు సైతం పూర్తిగా తరగతులు బోధించడం పాఠశాల అభివృద్ధికి ప్రధాన కారణమని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం పరిశీలించి, 100% విద్యార్థులు మధ్యాహ్నబడి భోజనం చేయటం పట్ల వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 03: ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతి రామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామపంచాయతీ లోని 5వ వార్డు సభ్యుడు ఏనుగు జనార్దన్ రెడ్డి తన దరఖాస్తులో గ్రామ సర్పంచ్ ఎలాంటి ప్రభుత్వ ఉత్తర్వులు, గ్రామపంచాయతీ తీర్మానం చేయకుండా ఏకపక్షంగా పంచాయతీ భవనాన్ని కూల్చివేసి, కార్యాలయ రికార్డులను భద్రపరచకుండా నిర్లక్ష్యం చేయడంపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. మంచిర్యాల పట్టణంలోని జవహర్ నగర్ కు చెందిన దేవి సుమలత తన కుమారుడికి 5వ తరగతిలో సీటు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం వేలాల గ్రామానికి చెందిన ప్యాగ శారద తన తాత సాదా బైనమా ద్వారా భూమి కొనుగోలు చేయగా 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నామని, 2020లో సాదా బైనమా పై దరఖాస్తు చేసుకున్నామని, పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన లక్కాకుల నర్సింగం తనకు గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ఇట్టి భూమి రికార్డులలో సీలింగ్ పట్టాగా చూపుతోందని, సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మున్సిపల్ పరిధిలోని అభినవ కాలనీ వాసులు తమ కాలనీలో రహదారి నిర్మాణం, నీటి నిల్వల నివారణ, వీధి దీపాల ఏర్పాటు, కనీస సదుపాయాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం రాజారాం గ్రామానికి చెందిన సేదం సంతోష తాము సాదాబైనమా కొరకు మీ-సేవ లో దరఖాస్తు చేసే సమయంలో జరిగిన పొరపాటును సవరించేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కు చెందిన వేల్పుల ఐలయ్య దివ్యాంగుడు అయిన తన 3 వీలర్ దివ్యాంగుల వాహనం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 70 దరఖాస్తులు అందరిని, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతి రామ్, ట్రైనీ కలెక్టర్ పలియత్ అలీ లతో కలిసి బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న "10 కోట్ల నశా ముక్తి ప్రతిజ్ఞ మహా అభియాన్--2026" గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వ్యసన రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. యువత మాదకద్రవ్యాల వ్యసనానికి దూరంగా ఉండేలా విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, వ్యసన రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ నెల 6 నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న మహా అభియాన్‌లో భాగంగా జిల్లాలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, సామాజిక సంస్థలలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు, వ్యసన రహిత భారతదేశం కోసం జాతీయ ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



సికిల్ సెల్ తల సేమియా బాధితులకు
సామాజిక పెంచన్ ల మంజూరు,

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం-ఎం.ఎల్.ఏ ప్రేమ్ సాగర్ రావ్



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 03: తెలంగాణ ప్రభుత్వం తలసేమియా,సికిల్ సెల్, ఎనీమియా బాధితులకు ఆగస్టు 15వ తేదీ నుండి నెలవారీ సామాజిక భద్రత పింఛన్లు మంజూరు చేసిన సందర్భంగా మంచిర్యాల ఎం.ఎల్.ఏ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావ్ మంచిర్యాల లోని ఐబీ చౌరస్తా వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చిత్రపటానికి మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ అసోసియేషన్ సభ్యులతో కలిసి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావ్ మాట్లాడుతూ సబ్బండ వర్గ ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, కార్పొరేటర్లు, నాయకులు, రెడ్ క్రాస్ అసోసియేషన్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసుల ఆందోళన - ధర్నాకు ఎమ్మెల్యే మద్దతు

జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 03: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఇంధన్‌పల్లి అటవీ రేంజ్ కార్యాలయం ఎదుట ఆదివాసీలు ఆదివారం అర్ధరాత్రి ఆందోళనకు దిగారు. చేపల వేటకు వెళ్లిన ఐదుగురు ఆదివాసులను అటవీ శాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారని ఆరోపిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సంఘీభావం ప్రకటించి, ఆందోళనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు మాట్లాడుతూ, అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్న ఐదుగురు ఆదివాసులను వెంటనే విడుదల చేసే వరకు తాను ఇక్కడి నుంచి కదిలేది లేదని స్పష్టం చేశారు. ఆదివాసీలను వేధించడం మానుకోవాలని అటవీ శాఖ అధికారులను హెచ్చరించారు.అటవీ శాఖ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, వంటలు సాగు చేసుకోనివ్వకుండా అడ్డుకోవడం, ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలతో ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఇటీవల మంత్రుల పర్యటన రోజున కూడా ఆదివాసుల ట్రాక్టర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు.ఇంధన్‌పల్లి ఎఫ్‌డీపీటీ శాంతారామ్‌తో పాటు ఉడుంపూర్, కడెం, ఖానాపూర్, జన్నారం ప్రాంతాల ఎఫ్‌ఆర్‌ఓలను వెంటనే బదిలీ చేసి, వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఇప్పటికే తనపై 52 కేసులు ఉన్నాయని, వంద కేసులు పెట్టినా భయపడేది లేదని, ఆదివాసుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.

పినపాకలో సీజనల్ వ్యాధుల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి



భద్రాద్రి కొత్తగూడెంఆగస్టు: 03:పినపాక నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలు, కాలనీల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం జిల్లా యంత్రాంగం అత్యవసర చర్యలు చేపట్టాలని మణుగూరు బాలాజీ నగర్‌కు చెందిన సామాజిక కార్యకర్త కర్నె రవి కోరారు. ఈ మేరకు సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో మురుగునీరు నిల్వ ఉండడం, చెత్త పేరుకుపోవడం వల్ల దోమల ఉధృతి పెరిగి ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఇంట్లో జ్వరాలతో బాధపడుతున్న వారు ఉన్న పరిస్థితి నెలకొన్నందున సంబంధిత పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన పలు డిమాండ్లు చేశారు. గ్రామాలు, కాలనీల్లో పారిశుధ్య పనులు చేపట్టి చెత్త, మురుగునీటి నిల్వలను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, అన్ని గ్రామాల్లో ఫాగింగ్ నిర్వహించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆరోగ్య సిబ్బందితో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత మండలాల అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి పినపాక నియోజకవర్గ ప్రజలను సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాపాడాలని కర్నె రవి విజ్ఞప్తి చేశారు.

మంచిర్యాల జిల్లా ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 03: కళలకు, కళాకారులకు పట్టుకొమ్మగా నిలిచిన మంచిర్యాల జిల్లా ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన జిల్లా స్థాయి సమావేశం చారిత్రాత్మకంగా నిలిచింది. సభ్యులందరి సుముఖతతో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారా ఐక్యతకు, సౌభ్రాతృత్వానికి గొప్ప నిదర్శనం చాటారు. అధ్యక్షుడిగా మహేష్ తోట, ఉపాధ్యక్షుడిగా తిరుపతి గౌడ్ , ప్రధాన కార్యదర్శిగా సదన్ యాదవ్, కోశాధికారిగా పొట్టాల నాగరాజు, ప్రచార కార్యదర్శిగా మాటేటి సాంబశివరావు బాధ్యతలు స్వీకరించారు. సంయుక్త కార్యదర్శులుగా చుకమ్మర్రి కృష్ణ వేణి, డి.ఎస్. చందు, కార్యవర్గ సభ్యులుగా పుప్పాల సుమన్, మల్లన్న,పాదం పున్నం,రంజిత్, ముఖ్య సలహాదారులుగా మేసినేని రాజన్న, యేమల సత్యనారాయణ, మామిండ్ల లక్ష్మణ్, కొప్పర్తి సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు అసోసియేషన్ సభ్యులు పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. జిల్లాలోని కళాకారుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, స్థానిక కళల పునరుజ్జీవనం, ప్రభుత్వం నుండి కళాకారులకు న్యాయమైన గుర్తింపు, చేయూత సాధన కోసం సమిష్టిగా, అవిరళంగా కృషి చేస్తామని నూతన కమిటీ ప్రతినిధులు దృఢ సంకల్పం వ్యక్తం చేశారు.

ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.



జయశంకర్ భూపాలపల్లి.ఆగస్టు 03: ప్రజావాణి వినతుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ దరఖాస్తులను వచ్చే వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ?కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 81 దరఖాస్తులు రాగా, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసినట్లు తెలిపారు. పెండింగ్ అర్జీలపై సమీక్ష జిల్లా స్థాయి ప్రజావాణికి సంబంధించి గత వారం వరకు ఉన్న 144 దరఖాస్తులు, అలాగే సీఎం ప్రజావాణి నుంచి వచ్చిన 47 దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పాత దరఖాస్తులతో పాటు, కొత్తగా వచ్చిన వినతులను రాబోయే వారం రోజుల్లోగా వేగవంతంగా పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఖరాఖండిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

: జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు, 03: కొత్తగూడెం ప్రగతి మైదానంలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లాకు ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమని, ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు.ప్రగతి మైదానంలో ప్రధాన వేదికను ఆకర్షణీయంగా రూపొందించడంతో పాటు ప్రోటోకాల్‌కు అనుగుణంగా ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, అధికారులు, విశిష్ట అతిథులు, మీడియా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను సక్రమంగా ఏర్పాటు చేసి బ్యారికేడ్లు, పార్కింగ్, సూచిక బోర్డులు, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం, మొబైల్ టాయిలెట్లు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వాటర్‌ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు వేదిక, విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లు సిద్ధంగా ఉంచి సౌండ్ సిస్టమ్, మైకులు, లైటింగ్, ఎల్ఈడీ స్క్రీన్లు ముందస్తుగా పరీక్షించాలని సంబంధిత శాఖలకు సూచించారు.వేడుకల ప్రాంగణంలో 108 అంబులెన్స్, వైద్య బృందాలు, ప్రథమ చికిత్స కేంద్రం, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని ఆరోగ్య శాఖకు ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఫైర్ టెండర్లను సిద్ధంగా ఉంచాలని, పోలీసు శాఖ ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం భారత ప్రభుత్వ ప్రోటోకాల్‌కు అనుగుణంగా అత్యంత గౌరవప్రదంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశు సంవర్ధక, అటవీ, వైద్యం, విద్య, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం, ఆర్టీసీ తదితర శాఖలు తమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా ఆకర్షణీయమైన ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.విద్యార్థులతో దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, నాటికలు నిర్వహించి జాతీయ భావనను పెంపొందించేలా కార్యక్రమాలు రూపొందించాలని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసే అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రశంసా పత్రాల ప్రదానం కోసం శాఖల వారీగా ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగుల వివరాలను నిర్దీత గడువులోపు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు తమకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి సమన్వయంతో పనిచేసి జిల్లా ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేలా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డిఆర్ఓ పద్మావతి, జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

విలాసాగర్ వావిలాల గండ్రపల్లి గ్రామాలలో
కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించిన ఏసిపి..



జమ్మికుంట,ఆగస్టు03:సోమవారం హుజురాబాద్ ఏసిపి, వాసంశెట్టి మాధవి, ఆధ్వర్యంలో పట్టణ ఇన్స్పెక్టర్ రామకృష్ణ గౌడ్, హుజురాబాద్ సబ్ డివిజన్ సిబ్బంది తో జమ్మికుంట మండలంలోని విలాసాగర్, వావిలాల, గండ్రపల్లి, గ్రామాలలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 20 సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిపై చలాన్లు విధించారు. అలాగే విలాసాగర్ వావిలాల గ్రామంలో అక్రమ ఇసుక నిల్వలను గుర్తించి వాటిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హుజరాబాద్ ఏసిపి మాధవి అన్నారు

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460